
అగ్నిగుండాల్లో నడుస్తున్న ఒగ్గుపూజారి

ఘనంగా మల్లన్న జాతర, అగ్నిగుండాలు

మండలంలోని కంచన్‌పల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో మల్లన్న కల్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయం చుట్టు బండ్లు, ట్రాక్టర్లను తిప్పారు. అలాగే అగ్నిగుండాల్లో భక్తులు నడిచి మొక్కులు తీర్చుకున్నారు. మల్లన్నకు బోనాలు సమర్పించారు. యాదవ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

– కౌడిపల్లి(నర్సాపూర్)


బండ్లు, ట్రాక్టర్ల ఊరేగింపు

క్లుప్తంగా

కష్టపడి పని చేసిన వారికి గుర్తింపునిస్తాం


మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు

హవేళిఘణాపూర్(మెదక్): అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తామని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సర్దన గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడుతూ.. పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుభాష్, హఫీజుద్దీన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆట వస్తువులు అందజేత


ఆట వస్తువులు అందిస్తున్న హెచ్‌ఎం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని ఉసిరికపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు ఆట వస్తువులు అందజేశారు. గజ్వేల్‌లోని వివేకానంద సొసైటీ ఆధ్వర్యంలో ఆట వస్తువులను హెచ్‌ఎం సుధాకర్‌కు అందజేయగా, వాటిని సోమవారం విద్యార్థులకు అందించారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ లహరి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలోని ఘడీం చెరువులో సోమవారం ఎంపీటీసీ లహరి ఉపాధిహామీ పనులను ప్రారంభించారు. ఫీల్డ్ అసిస్టెంట్ తిర్మల్, కిష్టారెడ్డి, కుమార్, రాజు, కూలీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు


ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతిపత్రం అందిస్తున్న మండల జర్నలిస్టులు

నిజాంపేట(మెదక్): మండలానికి చెందిన జర్నలిస్టులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావును సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు మెదక్ నియోజకవర్గంలోని మండల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఇళ్ల స్థలాలను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. పలు పత్రికల రిపోర్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న జాతర

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని యశ్వంత రావ్‌పేట గ్రామంలో మల్లన్న ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మల్లన్నకల్యాణం నిర్వహించారు. ఉత్సవాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లేశం, మండల అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

పురుగు మందేస్తే పంట ఎండిపోయింది


పురుగు మందును చూపుతున్న రైతులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన రైతు చిన్నకంతుల శ్రీశైలం వరి పంటకు మొగి పురుగు పట్టగా పురుగుల మందు పిచికారీ చేశాడు. పేటలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో మొగి పురుగు నివారణకు మందు కొన్నాడు. దానిని పంటకు స్ప్రే చేయగా వరి మచ్చలతో ఎరుపు రంగులోకి మారి ఎండు ముఖం పట్టింది. బాధిత రైతు శ్రీశైలం తనకు జరిగిన అన్యాయంపై వ్యవసాయశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశాడు. సోమవారం సూరారంలోని రైతు పంటను ఏఓ పరిశీలించారు. అనంతరం ఆ ఫర్టిలైజర్ దుకాణంలోని మందులను పరిశీలించారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు.

మహిళల అభ్యున్నతికి చేయూత

నర్సాపూర్: మహిళల అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులోని హన్మంతాపూర్‌లో మహిళా సమాఖ్య భవనం, వాటర్ ఫిల్టర్ కేంద్రాన్ని ఆమె మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు అందరిని మహిళా సంఘాల్లో చేర్పించి వారికి ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందిస్తున్నామని చెప్పారు. వాటర్ ఫిల్టర్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సహకారించిన స్నేహ ఫౌండేషన్ ప్రతినిధులను ఆమె అభినందించారు. మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. హన్మంతాపూర్‌లో ఇళ్లు లేని వారికి ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని సునీతారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జైత్ రాం నాయక్, మేనేజర్ మధుసూదన్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు రాంచందర్, సరిత, లక్ష్మి, భిక్షపతి, సత్యంగౌడ్, బాల్‌రెడ్డి, దావూద్, మెప్మా పీడీ ఇందిర తదితరులు పాల్గొన్నారు.


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

ఎరువుల దుకాణాలు తనిఖీ

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైసెన్స్ కలిగిన డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల చట్టం ప్రకారం స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలన్నారు. స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఎరువుల కొరత రాకుండా రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని తెలిపారు. రైతుల దగ్గర నుంచి ఆధార్ వివరాలను తీసుకొని ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలన్నారు. పురుగుల మందుల వ్యాపారం చేసే డీలర్లందరూ ఓఎల్‌ఎంఎస్ విధానంలో ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.


ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ

అతివేగంతోనే రోడ్డు ప్రమాదాలు

అల్లాదుర్గం(మెదక్): రాంగ్‌రూట్‌లో ప్రయాణం చేయడంతో పాటు అతివేగంగా వాహనాలు నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల 161 జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రయాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నా.. నిర్లక్ష్యధోరణే అవలంభిస్తున్నారని చెప్పారు. ఇటీవల ఒక బైక్‌పై మద్యం సేవించి నలుగురు ప్రయాణించడంతో ప్రమాదానికి గురై ముగ్గురు యువకులు ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లాపూర్, గడిపెద్దాపూర్ గ్రామాల వద్ద ద్విచక్ర వాహనదారులు రాంగ్ రూట్‌లో ప్రయాణం చేస్తున్నారని వివరించారు. రోడ్డు నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


అల్లాదుర్గం ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి

అమృత్ మహోత్సవంతో రైల్వేలకు మహర్దశ

మనోహరాబాద్(తూప్రాన్): అమృత్ మహోత్సవంతో రైల్వేలకు మహర్దశ వచ్చిందని బీజేపీ నాయకులు అన్నారు. సోమవారం దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ పలు రైల్వే స్టేషన్లు, ఓవర్‌బ్రిడ్జి, అండర్‌పాస్‌ల ప్రారంభోత్సవంలో భాగంగా మనోహరాబాద్ మండలంలోని కూచారం, డిల్లాయి, పాలాట రైల్వే గేట్‌ల వద్ద అండర్ పాస్‌ల కోసం బీజేపీ మండలాధ్యక్షుడు కమ్మరి నరేందర్‌చారి, జిల్లా నాయకులు మల్లేశ్, బీఆర్‌ఎస్ మండల నాయకులు, రైల్వే అధికారులు కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, వాహనదారులకు ఎలాంటి ఇక్కట్లు కాకుండా ప్రత్యేక చర్యలు చేశామని తెలిపారు. అంతకు ముందు మోదీ సందేశాన్ని ప్రొజెక్టర్ల ద్వారా విన్నారు. స్టేషన్ మాస్టర్ సురేందర్, మహేశ్, బీజేపీ నాయకులు అజయ్, ప్రభాకర్‌గౌడ్, మల్లేశ్, నాగరాజు, సుధాకర్, నరేష్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు మోంగ్యానాయక్, ఉదయ్‌రంజన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు సాయిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


కూచారంలో రైల్వే పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

కరాటే పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ


అవార్డులతో విద్యార్థినులు

వెల్దుర్తి(తూప్రాన్): నర్సాపూర్‌లో ఈ నెల 25న లెజెండ్ మాస్టర్ భూంరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన 5వ నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో వెల్దుర్తి కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు మంచి ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పాఠశాల నుంచి 38 మంది విద్యార్థినులు పాల్గొనగా 25 గోల్డ్, 8 వెండి, 5 కాంస్య పథకాలు గెలుచుకున్నట్లు కరాటే మాస్టర్ స్వాతి(కమల) పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులతో పాటు కరాటే మాస్టర్‌ను ఎస్‌ఓ ఫాతిమా, కేజీబీవీ సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.

వైభవంగా బీరప్ప విగ్రహ ప్రతిష్ఠ

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో సోమవారం బీరప్ప విగ్రహ ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు.


హోమం చేస్తున్న గ్రామస్తులు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

చిన్నశంకరంపేట(మెదక్): అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను చిన్నశంకరంపేట పోలీస్‌లు పట్టుకొని సీజ్ చేశారు. మండలంలోని సూరారం గ్రామానికి చెందిన చింతల సత్యనారాయణ ట్రాక్టర్‌లో భాగీర్థపల్లిలోని వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా నమ్మదగిన సమాచారంతో రైడ్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్‌ను సీజ్ చేసి, మైనింగ్ అధికారులకు హైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ నారాయణగౌడ్ చెప్పారు. అక్రమంగా ఇసుకను తరలించిన, మట్టిని తరలించిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి

మనోహరాబాద్(తూప్రాన్): భారత ప్రభుత్వం తపాల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన రూ. 10 లక్షల బీమాను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ అధికారులు తెలిపారు. సోమవారం మండలంలోని గౌతోజిగూడెంలో తపాల శాఖ ఆధ్వర్యంలో రూ.10 లక్షల బీమా పాలసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురికి బీమా పాలసీని వెంకటేశ్వర్లు, జిల్లా ఉప సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు రేణుకుమార్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్, కార్యదర్శి నందిని అందజేశారు.

విజయవంతంగా ఆరు గ్యారంటీలు అమలు

చేగుంట(తూప్రాన్): ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తామని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చేగుంటలో సోమవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ.. 27న 500లకే గ్యాస్ సిలిండర్ పథకం ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్, భాస్కర్, సంద్రుగు సతీశ్, స్టాలిన్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం


ఆంజనేయులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వ్యక్తి అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ మైపాల్‌రెడ్డి సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చాకలి ఆంజనేయులు ఈ నెల 12న ఉదయం పని నిమిత్తం సంగారెడ్డిరెడ్డి జిల్లా గుమ్మడిదలకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాత్రికి ఇంటికి చేరుకోలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆంజనేయులు భార్య పద్మ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ తెలిపారు.

ఇష్టంతో కష్టపడి చదవాలి


అవగాహన కల్పిస్తున్న మేలుకొలుపు కళాబృందం సభ్యులు

నర్సాపూర్ రూరల్: విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని మెదక్ ఎస్పీ కార్యాలయం మేలుకొలుపు కళాబృందం టీం సభ్యుడు సురేందర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని పెద్ద చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెదక్ ఎస్పీ కార్యాలయం మేలుకొలుపు కళాబృందం విద్యార్థులకు వివిధ విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఇందిరా జ్యోతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ శేఖర్ కళాబృందం సభ్యులు నాగరాజ్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

'దళిత కౌన్సిలర్‌ను వేధించడం సరికాదు'

తూప్రాన్: మున్సిపల్ 2వ వార్డు దళిత కౌన్సిలర్ మామిడి వెంకటేష్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్, బీజేపీ నాయకులు వేధించడం సమంజసం కాదని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మామిడి వెంకటేశ్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జెడ్పీటీసీ మల్లేశ్, శ్రీనివాస్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం చేయాలి

మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

కౌడిపల్లి(నర్సాపూర్): పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం కౌడిపల్లి పీహెచ్‌సీలో ఉమ్మడి కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండల ఏఎస్ఎంలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లకు పల్స్‌పోలియో చుక్కల మందు పంపిణీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 3న పల్స్‌పోలియో కార్యక్రమం ఉంటుందన్నారు. 0–5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఆరోజు వివిధ కారణాలతో చుక్కల మందు వేసుకోని పిల్లలను గుర్తించి 4, 5వ తేదీల్లో ఇంటింటికీ తిరిగి చుక్కల మందు వేయాలని తెలిపారు. ఉమ్మడి మండలంలో 0 –5 ఏళ్ల పిల్లలు 6,215 మంది పిల్లలు ఉన్నట్లు చెప్పారు. 34బూత్‌లతో పాటు ఆస్పత్రిలో, బస్టాండ్ వద్ద, మొబైల్ వాహనం ద్వారా ప్రత్యేకంగా పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. అర్హులందరికీ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఎలిజబెత్, రమేశ్, మార్త, సురేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజమణి, మజీదాబేగం పాల్గొన్నారు.


పల్స్‌పోలియో కార్యక్రమంపై శిక్షణ ఇస్తున్న మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

చేగుంట(తూప్రాన్): మార్చి 3న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని డాక్టర్ అనీల్ కుమార్ తెలిపారు. సోమవారం చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ అధ్యక్షతన పల్స్‌పోలియో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా చేగుంట మెడికల్ ఆఫీసర్ అనీల్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పల్స్‌పోలియో విజయవంతం కోసం చేయాల్సిన విధులను వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


గౌతాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విద్యార్థులు


పాపన్నపేట(మెదక్): గాజులగూడెంలో..


ఎద్దశంకరంపేట(మెదక్): కోళాపల్లిలో..


హవేళిఘణాపూర్(మెదక్): మాచవరంలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గౌతాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన విద్యార్థులు, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఒక్కరోజు విధులు నిర్వహించిన విద్యార్థులను హెచ్‌ఎం సోమకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

గాజులగూడెం పాఠశాలలో ..

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని గాజులగూడెం ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవం జరుపుకొన్నారు. డీఈఓగా సుశాంత్, ఎంఈఓగా ప్రణయ్, హెచ్‌ఎంగా నందిని, టీచర్లుగా నాగలక్ష్మి, దీపిక, స్రవంతి, సంజన పాల్గొనగా ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సందీప్ పర్యవేక్షించారు.

మాచవరం ప్రాథమిక పాఠశాలలో ..

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని మాచవరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని హెచ్‌ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగేంద్రమ్మ, రాజేశ్వర్‌రెడ్డి, కరుణాకర్‌లు పర్యవేక్షించి ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని దనూర ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోళాపల్లి పాఠశాలలో..

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కోళాపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన 2003 –04 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థులు, వారికి బోధించిన ఉపాధ్యాయులు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చిన్నప్పటి మధుర స్మృత్యులను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను సత్కరించి, షీల్డ్‌లను అందజేశారు.

పంచాయతీ కార్యదర్శిపై విచారణ

నర్సాపూర్ రూరల్: మండలంలోని అహ్మద్ నగర్ పంచాయతీ కార్యదర్శిపై విచారణ చేపట్టినట్లు ఎంపీఓ వైద్య శ్రీనివాస్ సోమవారం తెలిపారు. గ్రామ కార్యదర్శి సంతోష్‌పై జనవరి నెలలో గ్రామస్తులు ఇంటి నిర్మాణ అనుమతులు, కల్యాణ లక్ష్మి ఇతర పనుల కోసం లంచాలు తీసుకున్నట్లు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఈరోజు గ్రామంలో విచారించారు.


విచారిస్తున్న ఎంపీఓ శ్రీనివాస్